
# ప్రథమ బింబం

**వింధ్యవాసిని**




ప్రతిష్ఠాత్మకమైన యాడ్ ఏజెన్సీల యజమానులు, ఉద్యోగులు, సాంకేతిక నిపుణులు, మోడల్స్... వీళ్ళందరి కుటుంబాలతో కిటకిటలాడుతోంది సపేరా ఆడిటోరియం. ఏడాదికొకసారి డిసెంబరు నెలలో జరిగే ఈ యాడ్‌క్లబ్ బహుమతి పురస్కారాల సమారంభం, దేశ వ్యాప్తంగా ప్రచార పరిశ్రమలో పనిచేసే అందరి జీవితాల్లో ముఖ్యమయిన సంఘటన. ఈ బహుమతులకోసం వాళ్ళు సంవత్సరమంతా శ్రమిస్తారు.

ధరించిన దుస్తులు, ఫ్యాషన్ ఏక్సెసరీలతో, ఒకరితో ఒకరు పోటీ పడుతున్నట్లు కనిపిస్తున్న ప్రేక్షకులు హఠాత్తుగా తమలో తాము గుసగుసలాడటం కూడా మరిచిన వారిలా నిశ్శబ్దంగా స్టేజ్ వైపు దృష్టి నిలిపారు. ''2010 యాడ్‌క్లబ్ అవార్డ్ ఫర్ బెస్ట్ యాడ్ ఫిల్మ్ ప్రొడ్యూసర్ అండ్ డైరెక్టర్ ఎవరిదో మీరంతా ఊహించి ఉంటే అది కర్టెక్టే! వారెవరో కాదు మన చంద్రభానుగారు. వారీ ఏడు 'ప్రథమ' అనే మోడల్‌ను మనందరికీ పరిచయం చేశారు. శ్రీ చంద్రభానుగార్ని, ప్రథమను స్టేజ్ మీదికి ఆహ్వానిస్తున్నాము'' అని నాటకీయంగా చెప్పటానికి ప్రయత్నిస్తున్న యాంకర్ మాటలింకా పూర్తికాకముందే హాల్ చప్పట్లతో మారుమోగిపోయింది.

అప్పటివరకూ కళ్ళు అరమోడ్పుగా మూసి కూర్చున్న నేను, మెల్లిగా లేచి నిలుచుని నిట్టూర్చాను. అందరి కళ్ళూ నామీదే ఉంటాయని తెలుసు. ఆ ఉదయమే తెలిసిన ఈ అవార్డుకోసం జాగ్రత్తగా డ్రెస్ చేసుకున్న నేను నా లేత బూడిద రంగు ప్యాంటు, అదే రంగు జాకెట్ లోపల, నలుపు-తెలుపు చారల షర్టు, మ్యాచింగ్ కలర్ టైని గుర్తుచేసుకున్నాను. ఒంటరిగా స్టేజి ఎక్కాను. యాంకర్‌తో మెల్లగా విషయం చెప్పి ఒక సీడీ అందించాను.

''సారీ ఫోక్స్! హఠాత్తుగా వాళ్ళమ్మగారు గుండె పోటొచ్చి ఆస్పత్రిలో చేరవలసిరావటం వల్ల ప్రథమ మనముందుకు రాలేకపోయారు. కానీ తన సందేశాన్ని పంపించారు'' అన్నాడు యాంకర్.

మరు నిముషం సీడీ ప్లే అయింది. షహనాజ్ హుసేన్ సౌందర్యోత్పత్తుల వాణిజ్య ప్రకటన కోసం, తను ఆరోజు వేసుకున్న గంధం రంగు మీద ఎంబ్రాయిడరీ చేసిన వెండి నక్షత్రాలు మెరుస్తున్న చీర కట్టుకుని కుందనం బొమ్మలా తళుక్కుమంటున్న ప్రథమను చూసి, అక్కడున్నది ఆమె ప్రతిబింబమే కానీ ఆమె కాదని అందరూ మరిచిపోయారు.

నేను ప్రథమతో తీసిన ప్రకటనల షూటింగుల్లో కలిసి పనిచేసిన అప్పుడు అక్కడున్న సాంకేతిక నిపుణులు మాత్రం ''ఈసారి కూడా ఇంతేనా? ప్చ్!'' అనుకున్న నిరాశ వాళ్ళ ముఖాల్లో ప్రతిఫలించింది. వాళ్ళందరికీ ముందే తెలుసు, ఈ ప్రథమ బహుమతి వార్త. వాళ్ళింతవరకూ ప్రథమను రికార్డింగుల్లోనే చూశారు. ఈసారయినా ఆమెను నేరుగా చూస్తామని వచ్చిన వారి ఆశ నిరాశయింది.

లోపలున్న దిగులు, విచారాలను అణచిపెట్టి తెరమీద కనిపిస్తున్న ప్రథమ ఇలా అంటోంది. ''ఈ ఏడాది యాడ్‌క్లబ్ అవార్డ్ ఫర్ బెస్ట్ యాడ్ ఫిల్మ్ ప్రొడ్యూసర్ అండ్ డైరెక్టర్ బహుమతికి శ్రీ చంద్రభానుగార్ని ఎన్నుకుని క్లబ్ వారు తమ గౌరవాన్ని పెంచుకున్నారు. చంద్రభానుగారి జీనియస్‌నూ, వారు ప్రతి పనిలో తీసుకునే శ్రమను వర్ణించాలంటే మాటలు చాలవు'' కళ్ళు ఆర్పితే తెర మీద కనిపిస్తున్న ప్రథమ మాయమయిపోతుందేమో అన్నట్లుగా చూస్తున్న ప్రేక్షుల చెవిన ఆమె మాటలేవీ పడటం లేదు. కళ్ళు మిరుమిట్లుగొలిపే ఆమె అందాన్ని ఆస్వాదించడంలో తీరుబాటు లేని వాళ్ళందరి కళ్ళు, వాళ్ళ బ్రెయిన్ సెల్సును తెర మీద కనిపిస్తున్న ప్రథమ రూపం మీదే కేంద్రీకృతం చేస్తున్నాయి.

ఒక రకంగా చూస్తే పరిశ్రమలో నాకు మంచి స్థానమే ఉంది. నాలుగు పెద్ద క్లయింట్ల అకౌంట్లు నా చేతిలో ఉన్నాయి. వాళ్ళు నేను వేరే కంపెనీల్లో ట్రైనీగా శిక్షణ పొందుతున్నప్పట్నుంచీ నా వెంటే ఉన్నారు. నిజం చెప్పాలంటే వాళ్ళలో ఇద్దరు క్లయింట్ల ప్రోత్సాహం, ఆర్థిక సహాయం వల్లనే నా స్వంత కంపెనీని ప్రారంభించగలిగాను.

ఇంతకు ఆరు నెలల మునుపు...

★ ★ ★

శనివారం రాత్రి తొమ్మిది గంటల సమయం. కారు పార్క్ చేసి అప్పుడే ఇంట్లో అడుగు పెట్టాను. మొబైలు మోగితే ఎవరిదా అని చూశాను. నా చీఫ్ ఫోటోగ్రాఫర్ బాలు. 'ఇప్పటిదాకా అక్కడే ఉన్నాను కదా? ఇప్పుడేమయింది' అనుకుంటూ ''హలో'' అన్నాను.

''అనూష్క అర్జెంటుగా కాశ్మీర్ వెళ్ళాలట. వాళ్ళ తాతయ్యకు సీరియస్‌గా ఉందని వెళ్తోంది'' సంకోచంగా చెప్పాడు బాలు. అనూష్క మా నలుగురు మోడల్సులో ఒకరు. స్వంత ఊరు శ్రీనగర్ దగ్గర ఒక టౌను. ఆమె ఒకసారి కాశ్మీరుకు వెళ్తే కనీసం రెండు వారాలు పడుతుంది. అసలు తాతయ్య అనారోగ్యం, కాశ్మీర్‌కు వెళ్ళటం నిజం కాకపోవచ్చు. మోడల్సు డబ్బుకోసం ఒకేసారి రెండు కంపెనీల్లో పనిచేస్తామని అంగీకరించడం సర్వసాధారణం. అయినా అనూష్క మాటలు నిజమే అయినా అయ్యే నష్టం తప్పదు.

**ఆంధ్రభూమి కథలపోటీలో ఎంపికైన కథ**

మళ్ళీ బాలూనే అన్నాడు. ''సర్ నాదొక ఐడియా!''

''చెప్పు''

''అనూష్కతో ఉన్న క్లిప్స్ అన్నీ రికార్డ్ చేసి మిగతావి మనం ఎడిట్ చేసి కంపోస్ చెయ్యొచ్చు''

''ఎప్పుడెళ్తోంది ఊరికి?''

''సోమవారం సాయంత్రం ఫ్లైటు టికెట్ దొరికిందట. రేపు, సోమవారం మనం షూటింగ్ చెయ్యొచ్చు''

''సరే నీ ఇష్టం''


బాలు ఈ విషయంలో స్వయంగా శ్రద్ధ చూపిస్తున్నాడంటే, అనూష్క అతన్ని ఎలాగో కాళ్ళు పట్టుకునయినా ఒప్పించి ఉండాలి. దానికి ప్రతిగా అతనికేమిస్తానని చెప్పిందో? మామూలుగా మోడల్స్, వాళ్ళు ఎక్కువగా కలిసి పనిచేసే ఫోటోగ్రాఫర్లతో బాగా చనువుగా ఉంటారు.

సోమవారం, రాత్రి 10 గంటల ఫ్లైటుకు అనూష్కను సాయంత్రం ఏడు గంటల వరకూ వెళ్ళనివ్వకుండా షూటింగ్ చేశాము.

మంగళవారం మళ్ళీ ఇంకొక యాడ్‌ఫిల్మ్ షూటింగ్ స్పెషల్ ఎఫెక్ట్స్ కోసం తనకు సహాయంగా బాలు, ఇంకొక ఫోటోగ్రాఫర్ను పిలిచి పెట్టుకున్నాడు. ఆవేళ మళ్ళీ ఇందుకు టైము దొరకదని, సోమవారం రాత్రంతా బాలు ఎడిటర్తో కలిసి కూర్చుని అనన్యతో చేసిన యాడ్‌ఫిల్మ్ మీద పని చేసి ముగించాడు. అనూష్కను ప్రత్యేకంగా షూట్ చేసి, మిగతా ప్రాప్స్ అన్నీ నేరుగా మళ్ళీ మళ్ళీ షూట్ చేసి ఓవర్లాప్ చేశామని అనిపించదు. బాలు పని అంత చక్కగా ఉంటుంది.

★ ★ ★

ఢిల్లీ పబ్లిక్ రెసిడెన్షియల్ స్కూల్ ప్లస్ టూ చేస్తున్న మా బాబు రాజేష్ ఆ వేళ ఉదయం ఇంకా లేవకముందే ఫోన్ చేశాడు. నాలుగేళ్ళ క్రితం హరిణి యాక్సిడెంట్‌లో చనిపోయినప్పట్నుంచీ రాజేష్‌ను హాస్టల్లో చేర్పించాను. నేను వృత్తిగా ఎన్నుకున్న ప్రచార పరిశ్రమ హరిణి వెళ్ళిపోయాక నా దినచర్యను పూర్తిగా ఆక్రమించింది. అందులో రాజేష్‌కు చోటు చెయ్యలేకపోయాను.



ఉదయం నేను లేచినప్పట్నుంచీ ఆఫీసుకు వెళ్ళే తొందర్లో ఉంటానని వాడికి తెలుసు. అందుకే వాడెప్పుడూ రాత్రుళ్ళు పది తర్వాత ఫోన్ చేస్తాడు. కానీ ఈరోజు చేశాడంటే ఏదో కారణం ఉండాలి అనుకుంటూ ''హాయ్ రాజేష్, హౌ ఆర్ యూ మై సన్?'' అని అడిగాను.

''ఈ వీకెండ్ ఇంటర్ స్కూల్ బాస్కెట్ బాల్ ఫైనల్స్ మా స్కూల్లో. గుర్తుంది కదూ?''

నిజానికి ఆ విషయం నేను మరిచిపోయాను. అయినా నిజం చెప్పి వాణ్ణి నొప్పించటం ఎందుకు? ''ఓహ..గుర్తుంది'' అన్నాను.

''తప్పకుండా వస్తారు కదూ? పేరెంట్స్, స్టూడెంట్స్ డిన్నర్‌కు ప్రిన్సీ జాయిన్ అవుతారు'' ఇది గేమ్‌కన్న ముఖ్యమయిన విషయం నా కొడుక్కు అని తెలుసు. గేమ్‌కు పది నిముషాలు ఆలస్యం వెళ్ళినా వాడికి తెలీదు. కానీ డిన్నర్‌కు మాత్రం తప్పకుండా చివరి దాకా ఉండాలి.

వాడితో మాట్లాడుతూనే షూ వేసేసుకున్నాను. అలాగే బయటికి నడిచి కార్లో కూర్చున్నాను. అప్పటిదాకా కారు పక్కన డ్రైవర్తో మాట్లాడుతూ నిలుచుని ఉన్న నా సెక్రెటరీ/అసిస్టెంట్ దర్శన్ వచ్చి పక్కనే కూర్చుని ఆరోజు ఉన్న మీటింగులు, షూటింగుల గురించి చర్చించసాగాడు.

దర్శన్ మాటలు వింటున్నా నా మనసు మాత్రం రాజేష్ దగ్గరే ఉంది. శనివారం స్కూలుకెళ్తే డిన్నర్ తర్వాత నాతో

రాజేష్ రావడానికి ఇష్టపడతాడు. అందుకని ముఖ్య మయిన పనులేవీ ఆదివారం పడకుండా చూసుకోవాలి అనుకుని ఆ మాటే దర్శన్‌కు చెప్పాను.

కారు దిగి దర్శన్ నా వెనుక నడుస్తోంటే, ఆరోజు షూటింగ్ ఉన్న స్టూడియోలోపలికి వెళ్ళబోయాను. అంతలో అకౌంటెంట్ రామలింగం పిలిచాడు. చాలా అర్జెంటు అయితే తప్ప నన్నిలా డిస్టర్బ్ చెయ్యడు రామలింగం.

అతను కూర్చునే గది తలుపులు దగ్గరగా వేసున్నాయి. ''విన్నీతది అగ్రిమెంటు అయిపోయింది. ఈ ఏడు అగ్రిమెంటు సంతకం పెట్టనంటోంది''

''ఎందుకు?'' అన్నాను.

''తనకు మనం రోజువారీగా ఫీస్ ఇస్తున్నాము. ఇస్తున్నది డబుల్ చెయ్యమని అడుగుతోంది. బ్లూ ఎండ్ రెడ్ పబ్లిసిటీ, భాగ్యశ్రీ వాళ్ళు కూడా ఎక్కువ చేశారట''

విన్నీత మాతో చాలా పని చేస్తుంది. తనకెక్కువ చేస్తే అయిపోదు. మిగతావాళ్ళూ అడగటం మొదలుపెడ్తారు. కానీ తప్పదు, ఇవాళ షూటింగ్ ఉన్నది తనతోనే!

''ఒకేసారి డబుల్ ఇవ్వాలంటే కష్టం. తనతో మాట్లాడి మధ్యేమార్గంగా యాభయ్యో, అరవయ్యో శాతం పెంచుతామని, ఒప్పుకుని చూడండి. తను ఒప్పుకోకపోతే, చూద్దాం ఏం చెయ్యాలో'' అని స్టూడియో లోపలికి నడిచాను. ఈరోజు షూటింగ్ విన్నీతదే.

నాకు తెలుసు. ఇది ఇంతటితో ఆగదు. మిగతా ముగ్గురూ, తమ కాంట్రాక్టులు రెన్యూ చెయ్యాల్సి వచ్చినప్పుడూ ఈ గొడవే అవుతుంది.

★ ★ ★

అప్పుడే షూటింగ్ ముగించి ఆఫీసుకు వచ్చి నా గదిలో వెళ్ళి కూర్చున్నాను. ఒక్కోసారి, ఎక్కువ యాడ్ ఫిల్మ్ తియ్యవలసినప్పుడూ తీసినవే మళ్ళీ రిపీట్ చెయ్యవలసి వచ్చినప్పుడూ, మా స్టూడియోలో పని బాలూకు పూర్తిగా వదిలేసి నేను వసంత్ స్టూడియోలో రెండో షూటింగ్ దగ్గరికి వెళ్ళిపోయి అక్కడే ఉండిపోతాను. ఈ రోజు అలాగే అయింది.

నేను నా గదిలోకి వెళ్ళేటప్పటికి రాత్రి తొమ్మిదయింది. నాకోసమే చూస్తున్నట్లు బాలూ లోపలికొచ్చాడు. ఆ రోజు నేను లేనప్పుడు ఏదో జరిగిందని అతని ముఖం చూస్తే అర్థమవుతోంది. ఏమయింది అని కనుబొమ్మలు ఎగరేశాను.

''ఇవాళ నీరజ ఎన్ని గంటలకొచ్చిందో తెలుసా సార్?''

''పది గంటలకు షూటింగ్ కదా?''

''రెండింటికొచ్చింది. సిగ్గు లేకుండా అక్కడ మేమంతా కాచుకుని ఉంటే, సారీ కూడా చెప్పకుండా తనకోసం తెప్పించిపెట్టిన లంచ్ తినేసి ఏమీ పట్టనట్లు పని మొదలుపెట్టింది. పోనీ అప్పుడయినా పని సరిగ్గా జరగనిస్తుందా అంటే మేకప్ మాన్ దగ్గర్నుంచీ నా దాకా అందరితో గొడవలు. ఈమధ్యలో నీరజతో ఇలాంటి న్యూసెన్స్ ఎక్కువవుతోంది సార్!'' అని ముగించి బాలు ఇంటికి వెళ్ళిపోయాడు.

ఆఫీసు చాలా వరకూ ఖాళీ అయింది. నేను మామూలుగా మరుసటి రోజు కార్యక్రమాల గురించి, నాకోసం ఇంకా కాచుకుని ఉన్న దర్శన్‌తో చర్చించేవరకూ ఇంటికి బయలుదేరను.

కాకతాళీయంగా టేబులు మీదున్న ఆరోజు వచ్చిన ఇంగ్లీష్ న్యూస్ పేపర్ వైపు చూశాను. చేతికి తీసుకుని తిరగేశాను. నా దృష్టి ఆరో పేజీలో ప్రాముఖ్యంగా కనిపిస్తున్న ఐటం మీదికి వెళ్ళింది.

''ప్రోడక్ట్ సిములేషన్ స్టూడియో హెల్పింగ్ పోలీస్'' ఆ వార్త సారాంశం ఇది. ఫ్యాక్టరీలను, అక్కడ ఉత్పన్నమయ్యే ప్రోడక్టు, కొనదలచుకున్న వారికోసం సిమ్యులేట్ చెయ్యడానికి కొన్ని సాఫ్ట్‌వేర్లు ఉపయోగపడతాయని నాకు తెలుసు. అలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్నే ఉపయోగించి పోలీసుల దగ్గరున్న కొన్ని వర్ణనలు, ఆధారాల ద్వారా నేరస్తుల చిత్రాలు తయారు చెయ్యగలుగుతున్నారని తెలుస్తుంది.

ఇంటికెళ్ళి వంటతను చేసిపెట్టి వెళ్ళిపోయిన భోజనాన్ని మైక్రోవేవ్ అవెన్‌లో వేడి చేసుకుని భోంచేశాను. కంప్యూటర్ ఆన్ చేసి, సిమ్యులేషన్, వర్చువల్ రియాలిటి వంటి దగ్గరి అర్థాలు వచ్చే పదాల మీద ఇంటర్నెట్‌లో బ్రౌస్ చేశాను.

మూడు గంటలసేపు బ్రౌస్ చేస్తే పేపర్లో వచ్చిన ఢిల్లీ కంపెనీ ఫెర్నాండెస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సిమ్యులేషన్ స్టడీస్ అడ్రస్, డైరెక్టర్ ఫోన్

## మరో చాన్స్!

**అమృతా రావు నటించిన తెలుగు చిత్రం 'అతిథి'. ఆ సినిమా టైటిల్‌లాగానే ఒక్క సినిమాతోనే అతిథిలా ముంబయ్‌కి వెళ్లిపోయింది. మళ్లీ ఇన్నాళ్లకి ఆమెకి టాలీవుడ్ నుంచి ఆహ్వానం వెళ్లినట్టుగా తెలుస్తోంది. సిద్ధార్థ హీరోగా నిర్మాణం కానున్న ఓ చిత్రంలో అమృతారావ్‌ని హీరోయిన్‌గా ఎంపిక చేసారట. రెండోసారి తెలుగులో అడుగుపెడుతున్న అమృతకి ఈ సినిమా తర్వాతయినా మరిన్ని చిత్రాలు ఇక్కడ వస్తాయేమో! ఎందుకంటే అమృత హిందీ కెరీర్‌కి కూడా అంతంత మాత్రంగానే సాగుతోంది. 'వివాహ్' హిట్టయినా కూడా చెప్పుకోదగిన సినిమాలు ఆమెకి బాలీవుడ్‌లో లభించలేదు.**



నంబరు తెలిసింది. పేరు చూస్తే రీసర్చ్ ఇనిస్టిట్యూట్ అనిపించినా ఇది ప్రోడక్ట్స్, ఎక్విప్‌మెంట్ సిమ్యులేషన్స్ వేరే వాళ్ళకు చేసి పెట్టే బిసినెస్. ఈ టైములో డైరెక్టర్ జార్జ్ ఫెర్నాండీస్ ఆఫీసులో ఉండకపోవచ్చు. మెసేజ్ పెడదామని నంబరు డయల్ చేశాను.

ఫోను నాలుగుసార్లు రింగ్ అవగానే అవతల్నుంచీ ''హలో'' అని వినిపించింది. ఫెర్నాండీస్ ఇంకా ఇంటికి వెళ్ళలేదు. నాకన్నా పెద్ద వర్క్‌హాలిక్ అనుకున్నాను. ఇద్దరం మా కంపెనీలను గురించిన వివరాలు, స్వపరిచయాలు ఇచ్చిపుచ్చుకున్న తర్వాత అడిగాను. ''మీరు ఉపయోగిస్తున్న టెక్నాలజీ ద్వారా మనుషులను సిమ్యులేట్ చెయ్యవచ్చని ఇవాళ పేపర్లో మీ సంస్థ గురించిన వార్త చదివి అర్థం చేసుకున్నాను''

ఆరోజు శనివారం. సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు ఆయన కంపెనీలో ఫెర్నాండెజ్‌ను కలవడానికి ఒప్పించాను.

ఫోన్ పెట్టెయ్యగానే దర్శన్‌కు ఫోన్ చేశాను. ఒకటి- ఢిల్లీకి నా ఫ్లైట్ టికెట్టు బుక్ చెయ్యడానికి, రెండు- వచ్చేవారంలో నాలుగు రోజులు నా ఆఫీసు కార్యక్రమాలన్నీ కాన్సిల్ చెయ్యడానికి.

★ ★ ★

సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు సరిగ్గా ఫెర్నాండెజ్‌ను కలవడానికి, నేను విమానాశ్రయంలోనే ముఖం కడుక్కుని తయారయి నేరుగా ఫెర్నాండెజ్ ఆఫీసుకు దారి తీయాల్సి వచ్చింది.

నేను చేయదలచుకున్న పని రహస్యంగా ఉంచాలని చెప్పినందువల్ల, ఫెర్నాండెజ్ స్వయంగానాతో కలిసి పనిచెయ్యడానికి ఆరోజంతా నాకోసం విడిగా పెట్టుకున్నాడు.

తనకోసం ప్రత్యేకంగా కేటాయించుకున్న కంప్యూటర్ గదిలోకి నన్ను తీసుకెళ్ళాడు. కంప్యూటర్ ఒకటే కానీ ఎదురుగా టేబిల్ మీద రెండు ఎల్‌సిడీ మానిటర్లున్నాయి. కంప్యూటర్ అర్ధవృత్తాకారంలో ఉన్న ఆ విశాలమయిన గది మధ్యలో ఉంది. ఎదురుగా నాలుగడుగుల దూరం, నేలమీద నుంచీ, ఐదడుగుల ఎత్తు మీదొక పెద్ద టీవీ ఎల్‌సిడి మానిటరు గోడకు అమర్చబడి ఉంది. కంప్యూటర్ ఆన్ చెయ్యగానే అన్ని మానిటర్లలో ప్రాణం వచ్చింది.


నాతో రాత్రి మాట్లాడిన తర్వాత ఫెర్నాండెజ్ కాస్త పని, ఆలోచన చేసి పెట్టుకున్నట్లున్నాడు. రకరకాల కోణాల్లో ఆడ్రీ హెప్‌బర్న్ నుంచీ, జూలియా రాబర్ట్స్ వరకూ హాలీవుడ్ తారల ముఖాలు, శ్రీదేవి దగ్గర్నుంచీ ఐశ్వర్యా రాయ్ వరకూ బాలీవుడ్ తారల ముఖాలు ఉన్నాయి ఆ కంప్యూటర్లో. ఇంతమందివీ బొమ్మలే కాకుండా వాళ్ళ స్వరాల సాంపుల్స్ కూడా ఉన్నాయి. నేను చెయ్యవలసిందల్లా నాకేం కావాలో ఎన్నుకోవడమే.

నేనొక మానిటర్ ముందు కూర్చుని కావలసిన మార్పులు చెప్తుంటే, ఫెర్నాండెజ్ రెండో దాని ముందు కూర్చుని కంప్యూటర్ ఆపరేట్ చేశాడు. తనక్కావలసిన సహాయమంతా ముందరే మిగతా తన అసిస్టెంట్ల దగ్గర తీసుకుని, ఈ కంప్యూటర్లో మాకు అవసరమయ్యే డాటా అంతా ఉంచేసుకున్నట్లుంది. ఆ గదిలోకి ఇంకెవరూ రాలేదు. ఫెర్నాండెజ్ పిలవనూ లేదు. అందుకతనికి ధన్యవాదాలు చెప్పాను. ఈ సంగతి ఎప్పటికీ రహస్యంగా ఉంచే ఉద్దేశ్యం నాకేమీ లేకపోయినా ప్రస్తుతానికి ఎవరికీ తెలియొద్దని అనుకున్నాను. నా మనసును అతను అర్థం చేసుకున్నాడు.

శ్రీదేవి, ఐశ్వర్య ముఖాలను ఓవర్లాప్ చేసి బిపాషా బసు మేనిఛాయ, కాజోల్, సిమ్రాన్ స్వరాలను కలిపి ఒక సౌందర్యవతి రూపాన్ని మేము తయారుచేసేసరికి రాత్రి పది గంటలయింది. పేరేం పెట్టాలా అని చాలాసేపు ఆలోచించి ఏదీ కుదరక వదిలేశాము.

మరుసటి రోజు ఉదయం మళ్ళీ కలవగానే నామకరణం ముగించాము. అనన్య, నిరుపమ, అనోఖ్య, తార, మేఘమాలిక, మెరుపు, మెరుపుతీగ..ఇలా రాత్రంతా ఆలోచించిన తర్వాత, ఇది ప్రప్రథమంగా నేను సాధించిన ప్రయోగం కనుక 'ప్రథమ' అన్న పేరు చక్కగా కుదిరినట్లయింది.

నాతో మేము తయారుచేసి విడుదల చేసిన కొన్ని యాడ్ క్లిప్పింగ్స్ తీసుకొచ్చాను. వాటిలో అనూష్క, విన్నీత, నీరజ, రీనాలు మోడలింగ్ చేసిన క్లిప్పింగ్స్ ఉన్నాయి. 'రాధికా' ఆయుర్వేదిక్ సబ్బు, 'ధ్యానం' ఆపిల్ షాంపూ యాడ్స్ ఎన్నుకున్న ఫెర్నాండెజ్, అందులో ఉన్న మోడల్స్ బదులుగా ప్రథమ బింబాన్ని చేరుస్తూ ఎలా చేయాలో, నిదానంగా చేస్తూ నాకు చేసి చూపించాడు.



## బిపాషా స్టంట్స్

నల్లపిల్ల బిపాషా బసుకి తాజాగా పాకిస్తానీ సింగర్ ఆతిఫ్ అస్లం అనే గాయకుడి పాటలంటే తెగ ఇష్టం కలుగుతోందిట. తన కారులో అతని పాటల్నే వింటూ ఎంజాయ్ చేస్తోందిట బిపాషా. నిజంగా అతని స్వరం ఎంత మధురంగా వుంటుంది అంటూ సంబరంగా చెబుతుంది. అదలా వుంటే బిపాషా నటిస్తున్న తొలి అంతర్జాతీయ సినిమా 'సింగులారిటీ'లో కొన్ని ఫైట్స్ చేయబోతోంది. ఇందుకుగాను ఫైట్స్‌లో ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటోందిట బిపాషా.

తర్వాత నేనూ మరో రెండు క్లిప్పింగ్స్‌లో ఫెర్నాండెజ్ చేసిందే చేశాను. నేను విజయవంతంగా తను చేసింది సులువుగా చేసి ముగించేసరికి ఫెర్నాండెజ్ నా భుజం తట్టి చప్పట్లు కొట్టి మెచ్చుకుని తన సంతృప్తిని వ్యక్తపరిచాడు.

మరుసటి రోజు నాతో తెచ్చిన రెండు కొత్త యాడ్ స్క్రిప్టులు చూసి, 'వికుల్' టొమాటో కెచప్ స్క్రిప్టు ఎన్నుకున్నాడు ఫెర్నాండెజ్. మేము యాడ్స్‌లో ఉపయోగించే ఎరుపు ఎక్కువ ఎరుపుగా కనిపించాలని, ఎరుపు పెయింట్ వేసే టొమాటో పళ్ళకన్నా ఎక్కువ ఎరుపుగా తాజాగా కనిపిస్తున్న టొమాటోలు తయారుచేశాడు కంప్యూటర్లో అతను. వాటితోపాటు యాడ్‌కు కావలసిన ఇంకా కొన్ని ప్రాప్స్ తయారుచేసిన తర్వాత నన్ను అసలు యాడ్ ప్రథమనుపయోగించి సృష్టించమన్నాడు. అప్పటికి రెండ్రోజులయి తన ఆఫీసు విషయాలకు దూరంగా నాతోనే గడుపుతున్నందుకు ఫెర్నాండెజ్ ఆరోజు కొన్నిసార్లు నన్ను వదిలేసి వెళ్ళాల్సి వచ్చింది. అయినా నేను అంతవరకూ నేర్చుకున్న పాఠం వల్ల యాడ్ మొత్తాన్ని సాయంత్రం ఏడు గంటలకు ముగించగలిగాను. నా విజయానికి ఇద్దరికీ అయ్యే సంతోషానికీ టోస్ట్ చెయ్యడానికి ఆరోజు నేనొక షాంపేన్ బాటిల్ తెచ్చుకున్నాను నా బ్యాగులో.

ఇద్దరం కలిసి సెలిబ్రేషన్ కొనసాగించే ఉద్దేశంతో ఫెర్నాండెజ్ ఆఫీసుకు కొంచెం దూరమే ఉన్న లీ మెరిడియన్ హోటల్‌కు వెళ్ళే ముందు, ముందే అనుకున్నట్లు అతడు నాకు మూడు రోజులు చేసిన సహాయానికి ఫీజు మొత్తం రాసిన నా పర్సనల్ చెక్ ఆనందంగా ఫెర్నాండెజ్ చేతికిచ్చాను. ముందే అనుకున్నట్లు అతను నాకు డబ్బుకు రసీదివ్వలేదు.

★ ★ ★

గురువారం మధ్యాహ్నానికి ఊరు చేరినా ఎవరికీ ఫోన్ చెయ్యలేదు. ఆరోజంతా కొత్త మోడల్ ప్రథమను ఎలా లాంచ్ చెయ్యాలా అని స్ట్రాటజీ చేస్తూ ఉండిపోయాను. ప్రథమతో తయారుచేసుకున్న సీడీ రికార్డింగులు మళ్ళీ మళ్ళీ ప్లే చేసి చూసుకున్నాను. పడుకునే ముందు రాజేష్‌కు ఫోన్ చేశాను. ''హాయ్ డాడ్!'' అని సంతోషంగా పలుకరించే నా కొడుకును గూర్చి అనుకుంటే గర్వంగా ఉంటుంది. వాడు క్లాసులో టాపర్ కాదు, కావాలని నేను అనుకోను. వాణ్ణి ఒత్తిడి చెయ్యను. వాడికి కంప్యూటర్ అంటే ఇష్టం. కంప్యూటర్ ఇంజనీరింగ్ చేసి నాతో నా కంపెనీలోనే పనిచెయ్యాలని వాడి ఇష్టం. అందులో నా ఇష్టాఇష్టాలు, బలవంతం ఏమీ లేకపోయినా వాడి ఇష్టమే నా ఇష్టం. నేను మొదట్నుంచీ అదే నమ్ముతూ వచ్చాను. వాడూ నన్నెప్పుడూ నిరాశపరిచేలా ప్రవర్తించలేదు. వేరే వాళ్ళ నా స్నేహితుల అబ్బాయిలు అదే వయసువాళ్ళు చేసుకున్న అలవాట్లు, సభ్యత సంస్కారాలతో పోలిస్తే, మా వాడి విషయంలో నేను చాలా అదృష్టవంతుణ్ణే అనుకోవాలి. వాళ్ళమ్మ హఠాత్తుగా పోయాక మునుపటి ఉత్సాహం లేకపోయినా వాడిలో ఉండే 'కంపల్సివ్ ఆప్టిమిజం'లో మాత్రం మార్పు లేదు.

బాలు, దర్శన్‌కు ఫోన్లు చేసి ఊరి నుంచీ వచ్చేసినట్లు చెప్పాను. నా రాక గురించి విని దర్శన్ మాత్రం తేలికగా ఊపిరి పీల్చుకున్నాడని తెలిసింది. నేను ఢిల్లీకి వెళ్తున్నానని మాత్రం చెప్పి ఎందుకు వెళ్తున్నాను ఇన్ని రోజులు ఏం చేశానో చెప్పకపోవటం అతనికి నచ్చలేదు. కానీ నన్నేం అనలేడు కదా?

ఉదయం ఆఫీసుకు వెళ్ళగానే బాలూను నా గదిలోకి పిలిచాను. ఏం మాట్లాడకుండా ఆశ్చర్యపరిస్తే, ఎలా స్పందిస్తాడో చూద్దామని సీడీ ప్లే చేశాను. నా లాప్‌టాప్ ఎదురుగా కూర్చున్న బాలు వైపు తిప్పాను. సీడీ ప్లే అయినంతసేపూ కళ్ళార్పకుండా అక్కడ కనిపిస్తున్న సౌందర్యానికి తన కళ్ళు మిరుమిట్లు గొంటున్నట్లు పిచ్చివాడిలా చూస్తున్నాడు బాలు. రికార్డింగు ఆగిపోయాకే అతని గొంతు పెగిలింది. ''ఎవరు సర్! ఈ అప్సరస?''


''ప్రథమ అని మనం లాంచ్ చేస్తున్న కొత్త మోడల్! తను ప్రస్తుతం ఢిల్లీలో ఉంది. అందుకని అక్కడే రికార్డింగ్ చేసుకొచ్చాను''

''మంచి పని చేశారు సర్! తన కాంటాక్ట్ ఎవరికీ తెలియకపోవడమే మంచిది. వేరే కంపెనీలు ఎక్కువ డబ్బు ఆశ చూపి ఆమెను ఇప్పుడే ఎగరేసుకునిపోతే కష్టం. తర్వాతెలాగూ మనం ఆపలేము''

''ఈ సీడీలు స్క్రిప్టులు తీసుకుని ఇంకా కొన్ని ప్రాప్స్ షూటింగ్ ముగించి పాచ్ వర్క్ ఏం

## బాలీవుడ్‌లోకి అనుష్క?

కన్నడభామ అనుష్క శెట్టి తెలుగులో మంచి క్రేజ్ వున్న హీరోయిన్‌గా రాణిస్తోంది. ఇప్పుడిప్పుడే తమిళనాట కూడా తనదైన ముద్ర వేసుకునే ప్రయత్నాల్లో వున్నది. త్వరలోనే ఆమె బాలీవుడ్‌లోకి కూడా అడుగు పెట్టే అవకాశాలున్నాయని చెన్నయ్ వార్తలు చెబుతున్నాయి. అనుష్క నటించిన 'సింగం' తమిళనాట సూపర్ హిట్టయింది. తెలుగులో 'యముడు' పేరుతో అనువాదమైన ఈ చిత్రమూ హిట్టయింది. ఇదే సినిమాని హిందీలో అజయ్ దేవ్‌గన్ హీరోగా నిర్మించడానికి సన్నాహాలు జరుగుతున్నట్టు, అందులో అజయ్ సరసన అనుష్కని హీరోయిన్‌గా ఎంపిక చేయబోతున్నట్టు వార్తలు వినవస్తున్నాయి.



చెయ్యాలో చూడు..అన్నట్లు సాంపిల్స్ క్లయింట్లకు చూపి వాళ్ళ అంగీకారాలు తీసుకోవాలి''

ఇంత అందంగా ఉన్న ప్రొఫెషనల్ మోడల్ను ఎవరయితే ఒప్పుకోరు? అని అనుకుంటున్నట్లు నా చివరి మాటలేం పట్టనట్లు సీడీలు పట్టుకుని బయటికి నడిచాడు బాలు. మేమిద్దరం అనుకున్నట్లే ప్రథమ మా క్లయింట్లందరికీ చాలా నచ్చింది.

★ ★ ★

ప్రథమ అందరికీ ఎంతగా నచ్చుతోందంటే అందరు క్లయింట్లూ తమ యాడ్స్‌లో ఎంత డబ్బయినా సరే ఆమే మోడల్ చెయ్యాలంటున్నారు. ఊరికి దూరంగా ఎవరికీ తెలియని ఒకచోట నా కంప్యూటర్ స్టూడియో తయారుచేసుకున్నాను. చాలావరకూ ఫెర్నాండెజ్ ల్యాబ్‌ను డూప్లికేట్ చేశాను. ఆఫీసులో కాంపిటీషన్ నుంచీ తప్పించుకోవడానికి ప్రథమ ఉనికిని రహస్యంగా ఉంచతున్నానే భావంతో నడుపుకొస్తున్నాను. నా ఆఫీసు ఫోటోగ్రాఫర్లు, నాకిక్కడ వేరే టీము ఉందని అనుకుంటున్నారు. ఇక్కడ తయారుచేసిన సీడీలు ఆఫీసులో పాచ్‌వర్క్ చేసి యాడ్స్ విడుదల చేస్తున్నాము. ఈ మధ్యలో ప్రథమ తప్పనిసరిగా హాజరవ్వాల్సిన పార్టీలకు, సమారంభాలకు, తన గైరుహాజరుకు ఏదో ఒక కారణం చెప్పి తప్పించుకున్నాను.

'భాను క్రియేషన్స్' అని కంపెనీ ఒకటి రిజిస్టర్ చేసి బ్యాంకు ఎకౌంటు ఓపెన్ చేశాను. అందులో ప్రథమ పారితోషికం చెక్కులన్నీ వేస్తున్నాను.

ఆరు నెలల్లో ప్రథమకు ఆమెతో నేను తీసిన యాడ్‌ఫిల్మ్‌కు యాడ్‌క్లబ్ అవార్డురావటంతో, ఆ రాత్రంతా నాకింకా ఏం కావాలి, ఎన్నాళ్ళిలా ఈ ప్రయోగాన్ని కొనసాగిస్తాను? ప్రథమను ఎందుకిలా రహస్యంగా ఉంచారు? ఆమె విజయవంతయిన భవిష్యత్తును ఎందుకు నా కంపెనీకే పరిమితం చేశాను అనే పరిశ్రమ ఒత్తిడి నామీద ఎక్కువవుతోంది. ఈ ప్రయోగానికి ముగింపు పలకాల్సిన టైము వచ్చిందా అనుకున్నాను.

★ ★ ★

ఉదయం ఆఫీసుకు వెళ్లగానే బాలు గబగబా నా గదిలోకి వచ్చాడు.

''సర్! అవార్డు కూడా రావడంతో సమారంభానికి వచ్చిన చంద్రా ఫిల్మ్స్ డైరెక్టర్ ప్రథమను కలవాలని వచ్చారు. ఆమె అందాన్ని, ఆమె నటనను యాడ్స్‌లో చూసారట. కానీ నిన్న కూడా తను కనిపించకపోవడం అందరికీ ఆశ్చర్యంగా వుంది. చాలా పుకార్లకు కూడా దారితీసింది''

''అంటే?''

''మీరామెను మీ బిజినెస్ స్వార్థంతో ఎవరూ కలవకుండా ఆమెను కిడ్నాప్ చేసి ఉంచారని అనుకుంటున్నారు''

హఠాత్తుగా నా మొబైల్ ఫోన్ మోగింది.

తీసుకున్నాను. భాను క్రియేషన్స్ పేరుతో మేము స్థాపించుకున్న కంప్యూటర్ స్టూడియో దగ్గర ఉండే వాచ్‌మన్‌ది ఫోను. ''సార్! ఇక్కడ మంటలు లేచాయి. కరెంటు వైరేదో షార్ట్‌సర్క్యూట్ అయి అంటుకున్నట్టుంది, మీరు త్వరగా రావాలి''

వెంటనే నాకొక ఆలోచన తట్టింది. ''ఫైరింజనుకు ఫోన్ చేశారా?''

''వచ్చింది సార్! ఫైరింజను. అయినా అప్పుడే స్టూడియో అంతా కాలి బూడిదైంది. జనం చాలా మందే చేరారు. కానీ ఏమీ చెయ్యలేకపోయాము. నిప్పు త్వరగా అంటుకుంది''

''ఒక్క నిముషం'' అని అతన్ని హోల్డ్‌లో పెట్టాను.

''అంతా అయిపోయింది బాలూ, స్టూడియో దగ్గరనుంచీ ఫోను, అంటుకుని మండుతోందిట''

''లోపల షూటింగ్ జరుగుతోందా?''


''అవును'' అని పెదవి విరిచాను.

''ప్చ్! వాళ్లమ్మకు తెలియజెయ్యడమెలాగో? ఆవిడసలే గుండె జబ్బు మనిషి''

''స్టుడియోకు ఇన్స్యూరెన్స్ ఉందా?'' అనడిగాడు.

ఉందని తల ఊపాను.

''ఎందుకైనా మంచిది, న్యూస్‌పేపర్స్ వాళ్లకు చెప్పెయ్యనా? ఎలాగైనా తెలుస్తుంది. మనమే చెప్తే సరిపోతూంది'' అని లేచి వెళ్లాడు బాలు. నేను అడ్డు చెప్పలేదు. అతడు అటు వెళ్లగానే పోలీసులు వచ్చి అడిగితే ఏం



## ఇలియానా అదృష్టం!

హిందీ సినిమాల్లో రాణించాలని ఎవరికి మాత్రం వుండదు చెప్పండి. కానీ అవకాశాలు రావద్దూ? ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఆ అవకాశం ఇప్పుడు ఇలియానా ఇంటి తలుపు తట్టిందిట. తెలుగులో టాప్ స్టార్‌గా రాణిస్తున్న ఈమెకి హిందీలో రణబీర్ కపూర్‌తో జంటగా నటించే చాన్స్ వరించబోతోందిట. అనురాగ్ బసు దర్శకత్వం వహించే 'బర్ఫీ' అనే సినిమాలో ఇద్దరు హీరోయిన్లలో ఒక హీరోయిన్‌గా ఇలియానాను తీసుకోవాలని అనుకుంటున్నారట. మరో హీరోయిన్‌గా ప్రియాంకా చోప్రా నటిస్తుంది.

చెప్పాలో ఇంకా లైన్లో ఉన్న వాచ్‌మన్‌కు చెప్పాను.

ఇన్నాళ్లూ ఒక ధ్యేయంతోనే ప్రథమ బింబంతో పనిచేస్తూ వచ్చినా ఎందుకో ఎప్పుడూ తప్పు చేస్తున్నాననే భావం అంతర్గతంగా ఉండేది. ఈ అధ్యాయానికి ఇదే తగిన ముగింపు అనిపించింది.

ప్రస్తుతానికి ఈ చిక్కుముడిలోంచి బయట పడడానికిదొక అవకాశం. తర్వాతెప్పుడో ఇలాంటి సాంకేతిక జ్ఞానమొకటి ఉపయోగిస్తే మోడల్స్ ఉపయోగానికి తిలోదకాలివ్వొచ్చని పరిశ్రమలో అందరికీ తెలిసేలా చెయ్యాలా? ఏమో?

★ ★ ★

ఏడు గంటలకు నిద్రలేచి పేపర్లో నా స్టూడియో మంటల వార్త కోసం వెదుకుతున్న నాకు 'డైరెక్టర్ ఆఫ్ ఫెర్నాండెజ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిమ్యులేషన్ స్టడీస్ డైస్ ఇన్ కార్ యాక్సిడెంట్' అన్న వార్త మొదట ఆకర్షించింది, పూర్తిగా చదివాను.

మా ఇద్దరి పరిచయం ఆ మూడు రోజులు కలిసి పనిచేసిన అనుభవమే. తర్వాత మా ఇద్దరి మధ్య ఫోన్ కాల్స్ కూడా లేవు. అయినా ఫెర్నాండెజ్ ఇక లేడు అనుకుంటే బాధగా అనిపించింది.

పేపర్ మడిచి కాఫీ కలుపుకుని తాగుదామని లేచాను. ఇంటి ముందు పోలీసు జీపు ఆగటం గమనించాను.

ఇన్‌స్పెక్టర్, ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్లు హాల్లోకొచ్చారు.

''మీ మోడల్ మిస్ ప్రథమ స్టూడియో మంటల్లో కాలిపోలేదని కనుక్కున్నాము. అక్కడ ఆమె బాడీ ఏం లేదు. మీరే ఆమెను చంపి ఎక్కడో దాచి స్టూడియో మంటల్లో కాలిపోయిందని మీ వాచ్‌మాన్‌తో చెప్పించారనుకుంటా. ఈ నేరం మీద మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాము. మాతో రండి స్టేషన్‌కి'' అని ఇన్‌స్పెక్టర్ చెప్పాడు.

వాళ్లతో జీపెక్కి వెళ్లేలోపు దర్శన్‌కు ఒక కాల్ మాత్రం చెయ్యనిచ్చారు. నా మొబైల్ తీసుకున్నాడు ఇన్‌స్పెక్టర్.

★ ★ ★

దర్శన్ లాయర్ని వెంటబెట్టుకుని స్టేషన్‌కు వచ్చేసరికి మధ్యాహ్నం ఒంటి గంటైంది. అంతవరకూ పోలీసుల అనుమానం తీర్చడానికి ప్రథమ అనే వ్యక్తి అసలు లేదనీ, ఆమెను చంపడమనేది అసాధ్యమనీ చెప్పినా వాళ్లు నమ్మరు. అందుకని నా లాయర్లు వచ్చాక మాట్లాడతానని తప్పించుకున్నాను. పరిశ్రమలో నాకున్న స్థానం తెలిసినట్టుంది ఇంకేం మాట్లాడించకుండా వదిలేశారు అనుకున్నాను. నేను లాకప్‌లో వున్నప్పుడు ఇన్‌స్పెక్టర్‌కు వచ్చిన కొన్ని ఫోన్‌కాల్స్‌లో దర్శన్‌ది ఒక కాల్ ఉందనీ, నన్ను కొంచెం బాగా చూసుకొమ్మని అడుక్కున్నాడనీ నాకు తెలీదు.

దర్శన్, లాయర్లను రాజేష్ వెంబడించి రావటం చూసి ఆశ్చర్యపోయాను. ఆరోజే వాడికి పరీక్షలు ముగిసి స్కూలుకు సెలవులు. పికప్ చెయ్యనక్కర్లేదు. తనే వస్తానని చెప్పినందుకు ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపోయాను.

మేమందరం స్టేషన్నుంచి బయటికి నడిచే ముందు, దర్శన్ వెనక్కి వెళ్లి ఇన్‌స్పెక్టర్‌తో ఏదో మాట్లాడడం, పాంటు జేబులోంచి, ఒక కవరేదో తీసి అతనికివ్వటం గమనించాను. అప్పుడర్థమైంది, నన్ను పోలీస్ స్టేషన్‌లో ఎందుకు ఊరికే వదిలేసారో.

★ ★ ★

లాయర్ పార్థసారధి మళ్లీ కలుస్తానని చెప్పి వెళ్లిపోయాడు. ముగ్గురం, హోటల్నుంచి ఆర్డర్ చేసిన భోజనం తిన్నాము. దర్శన్ కూడా వెళ్లిపోయి సాయంత్రం దాకా మమ్మల్ని ఒంటరిగా వదిలేసాడు.

నేను మొదట ఫెర్నాండెజ్ ఇన్‌స్టిట్యూట్ గురించి పేపర్లో చూసి ఢిల్లీకి వెళ్లినప్పటినుంచీ ఇప్పటిదాకా జరిగినది, క్లుప్తంగా రాజేష్‌కు చెప్పాను. నేను ప్రథమ అనే మోడల్‌ని చంపలేదని పోలీసులను, కోర్టును నమ్మించాలంటే అసలు ప్రథమ అనే వ్యక్తి ఒక ప్రతిబింబమే కాని నిజం కాదని నమ్మించాలి. ఎలా?

నా స్టూడియో అంతా కాలిపోయింది కాబట్టి ఆ కంప్యూటర్‌లో వున్న ఆధారాలేవీ ఇప్పుడు దొరకవు. ఇక మిగింది నా స్వంత లాప్‌టాప్ ఒకటే. దాన్నే తీసి ఆన్ చేశాము. కొంచెంసేపు వెదకడం అయ్యేసరికి నాకన్నా రాజేష్‌కు కంప్యూటర్ల గురించి బాగా తెలుసని కనుక్కున్నాను. అందుకని వాణ్ణే గాలించడానికి వదిలేసి నేను వెళ్లి నీరసంగా

## ప్చ్! హన్సిక!!

క్రోలీవుడ్‌లో కొత్తగా ప్రవేశించి వరసగా మూడు సినిమాల్లో నటించేస్తోన్న ముంబయ్ చిన్నది హన్సిక నటిస్తున్న ఓ తమిళ చిత్రానికి ప్రభుదేవా దర్శకుడు. ఈ సినిమా షూటింగ్ సందర్భంగా హన్సిక నటనను తెగ పొగిడేస్తున్న ప్రభుదేవా తీరుకి జనాలంతా విస్తుబోతున్న నేపథ్యంలో హన్సిక-ప్రభుదేవాల మధ్య 'ఏదో' దోస్తీ వుందన్న వార్తలు జోరుజోరుగా చెన్నయ్ సినీవర్గాల్లో షికారు చేయడం మొదలైంది. అసలే ప్రభుదేవా-నయనతారల గొడవ ఓ వైపు ప్రచారంలో వుంటే తన పేరు వార్తల్లోకి రావడంతో భయపడిపోయిన హన్సిక- ప్రభుదేవా నాకు అన్నయ్యలాంటి వాడు. ఈ వార్తలన్నీ కొంతమంది పనిగట్టుకుని చేస్తున్న దుష్ప్రచారం మాత్రమే అంటూ కొట్టిపారేసింది.




పడుకున్నాను.

సాయంత్రం ఏడు గంటల తర్వాత లాయర్ పార్థసారథిని తీసుకుని వచ్చాడు దర్శన్. అందరం కాఫీ మగ్గులు చేతుల్లో పట్టుకుని కూర్చున్నాము. మధ్యాహ్నం రాజేష్‌కు చెప్పిన కథంతా మళ్లీ అన్ని వివరాలతో అందరికీ వివరించాను. నా కంప్యూటర్‌లో దొరికిన ఫైళ్లేవీ ప్రథమ మనిషి కాదు చిత్రం మాత్రమే అన్న నిజానికి ఆధారాలుగా పనికిరావు అని అప్పటికి నాకు తెలిసిపోయింది.

ఢిల్లీకి ఫెర్నాండెజ్ ఇన్‌స్టిట్యూట్‌కు ఒకసారి వెళ్లి అతని కంప్యూటర్లో వెదికిచూడ్డం ఒక మార్గమని పార్థసారథి అభిప్రాయం.

నేను ఊరు వదిలి వెళ్లడానికి లేదు. రాజేష్ దర్శన్ కలిసి వెళ్లేందుకు నిర్ణయమైంది. అప్పుడు గుర్తొచ్చింది నాకు, నేను ఆ ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్లిన సాక్ష్యాలేవీ అక్కడ వదల్లేదని. మా ఇద్దరి మీటింగ్‌ను రహస్యంగా ఉంచాలనే ఉత్సాహంలో సెక్యూరిటీ రిజిస్టర్‌లో కూడా నా పేరు రాయలేదు. మూడు రోజులూ రిసెప్షన్ నుంచీ నేరుగా ఫెర్నాండెజ్ కంప్యూటర్ రూంకి వెళ్లిపోవటం వల్ల ఆఫీసులో వేరే ఎవరికీ నా రాక గురించి తెలియదు.




ఫెర్నాండెజ్ అయినా బ్రతికుంటే ఈ ఆధారాలేవీ అవసరం లేకుండా అతనికొక ఫోన్ చేస్తే చాలు సహాయం చేసేవాడు.

''డాడీ! ఢిల్లీ నుంచీ మీరు తెచ్చిన సీడీలు బాలు తిరిగి ఇచ్చాడా?''

నాకేం అర్థం కాలేదు. 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' ఫైళ్లేవీ లేవు ఆ సీడీల్లో.

''కాపీ చేసుకుని తిరిగి ఇచ్చాడు. నా లాప్‌టాప్ బ్యాగు పవర్ కేబుల్ ఉంచే పౌచ్‌లో చూడు. అందులోనే ఉండాలి. అదెప్పుడూ నా వెంటే వుంటుంది కాబట్టి అందులోనే వేసినట్టు గుర్తు''

వెతికి రెండు సీడీలు బయటికి తీశాడు రాజేష్. సీడీ కవర్‌మీద ఫెర్నాండెజ్ కంపెనీ లోగో, డిజైను అన్నీ ఉన్నాయి. ఇంత రహస్యంగా ఇంత చేసిన వాణ్ణి ఇది గమనించకుండా వాటిని బాలుకు ఇవ్వడం ఆశ్చర్యం. అతను కాపీ చేసుకున్న వెంటనే తిరిగి ఇచ్చేసినందుకు గమనించి ఉండడు.

ముగ్గురూ కలిసి నన్ను చాలా సేపు ప్రశ్నించి చూశారు. ఇంకేమైనా నాకూ ఫెర్నాండెజ్‌కూ మధ్య జరిగిన ట్రాన్సాక్షన్‌కు ఆధారాలు దొరుకుతాయేమోనని. ఊహూ.. లాభంలేదు. మా ఇద్దర్లో ఎవరమూ ఇలాంటి పరిస్థితి ఎదుర్కోవలసి వస్తుందని అనుకోలేదు. అతనైతే అసలు లేడు. నా దగ్గరే ఆధారాలూ లేవు.

చివరికి దర్శన్, రాజేష్, ఆ రెండు సీడీలు తీసుకుని ఢిల్లీకి బయల్దేరారు. నేను ఒంటరిగా నా ఆలోచనలు, భయాలు తోడుగా వుండిపోయాను.

ఫెర్నాండెజ్ ఇన్‌స్టిట్యూట్ ఇప్పుడు ఎవరు నడుపుతున్నారో? వీళ్లను కేవలం ఈ సీడీల సహాయంతో లోపలికి రానిస్తారా? ఫెర్నాండెజ్ పర్సనల్ అకౌంట్‌లో మాత్రమే చూడగలిగిన నా అమాయకత్వాన్ని నిరూపించగలిగిన కంప్యూటర్ ఫైళ్లు వీళ్లకు దొరుకుతాయా? వెనుకా ముందూ ఆలోచించకుండా నేనీ పని చేసుండాల్సింది కాదేమో అని మొదటిసారి అనుకున్నాను.

○



## మలైకా క్రేజ్!

ఇటీవల వచ్చిన సల్మాన్ ఖాన్ సినిమా 'దబంగ్' సూపర్‌హిట్టయిన సంగతి తెలిసిందే! ఇందులో మలైకా అరోరా ఐటమ్ సాంగ్ 'మున్నీ బద్నామ్' కూడా దుమ్ము దులిపింది. ఇండియాలోనే కాకుండా ఈ పాట పాకిస్తాన్‌లోనూ సూపర్ హిట్టు కావడం విశేషం. ఈమధ్య కాలంలో పాకిస్తాన్‌లో విడుదలైన హిందీ సినిమాల్లో 'దబంగ్' సినిమాదే పైచేయి. అందునా ఈ ఐటమ్ నంబర్ సంగతైతే చెప్పక్కర్లేదు అంటున్నారు సినీజనాలు. బావగారు సల్మాన్ హీరోగా నటించిన చిత్రంలో మరదలు పిల్ల మలైకాకి పేరు రావడం మంచిదే కదా!